విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న మెదక్‌టుడే దినపత్రికలో విలేకరులుగా పనిచేయుటకు బ్యూరో, మండలలా , జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

RNI NO,TELTEL/2023/88524
మెదక్ టుడే
తెలుగు దినపత్రిక MEDAK TODAY

Call us now!
9494117870

RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

బుధవారం, మే 28 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 226

## హైదరాబాద్ లో ట్రాఫిక్ కష్టాలు..
## సీఎం రేవంత్ సంచలన నిర్ణయం

**హైదరాబాద్** :తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఓ మెట్రోపాలిటన్ సిటీ. నిత్యం ట్రాఫిక్, వాహనాల రద్దీ కారణంగా నగర వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైదరాబాద్ లో మెట్రో రైలు సదుపాయం ఉన్నా రద్దీ మాత్రం రోజురోజుకూ పెరిగిపోతోంది. నగరవాసుల సౌకర్యార్థం తెలంగాణ ప్రభుత్వం పలు ఫ్లైఓవర్లు, అండర్ పాస్ లు నిర్మిస్తోంది. ఈ క్రమంలో తాజాగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.హైదరాబాద్ లోని ఐటీ కారిడార్ లో నిత్యం ట్రాఫిక్ రద్దీతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ కారణంగా సమయానికి కార్యాలయాలకు చేరుకోవడంలో ఐటీ ఎంప్లాయిస్ కు ఆలస్యం అవుతోంది. ఈ క్రమంలో ఐటీ కారిడార్ లో ట్రాఫిక్ కష్టాలు త్వరలో తీరను న్నాయి. ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్ వంతెన ప్రారంభానికి



రంగం సిద్ధమైంది. జూన్ మొదటి వారంలో ఫ్లైఓవర్ ప్రారంభం కానున్నట్లు అధికారులు వెల్లడించారు.ఐటీ కారిడార్ ఉద్యోగులకు గుడ్ న్యూస్. జూన్ మొదటి వారంలో ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్ మధ్య ఉన్న ఫ్లై ఓవర్ ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ మేరకు వంతెన ప్రారంభానికి ఏర్పాట్లు వేగవంతం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఇది మల్టీ లెవెల్ ఫ్లైఓవర్ అని స్పష్టం చేశారు. ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే గచ్చిబౌలి వద్ద ట్రాఫిక్ రద్దీ పూర్తిగా తగ్గనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.హైదరాబాద్ లో ట్రాఫిక్ ను తగ్గించడం కోసం ఇటీవల అంబర్ పేట ఫ్లైఓవర్ ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను మే 5న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభించారు. మొత్తం 1.7 కిలోమీటర్ల పొడవు ఉంది. నాలుగు లేన్లతో కలిసి ఉంది అంబర్ పేట ఫ్లైఓవర్. ఈ ఫ్లైఓవర్ నిర్మాణానికి రూ.335 కోట్లు ఖర్చుయినట్లు సమాచారం. అంతకుముందు జనవరిలో ఆరాంఘర్ ఫ్లైఓవర్ ను

### భారత్‌కు డేంజర్ న్యూస్ చెప్పిన అమెరికా ఇంటెలిజెన్స్
## పాకిస్థాన్, చైనా నుంచి ముప్పు



**చైనా:**2025 వరల్డ్ థ్రెట్ అసెస్‌మెంట్ అనే పేరుతో ఇటీవల విడుదలైన యుఎస్ ఇంటెలిజెన్స్ నివేదిక ఇండియాకు డేంజర్ బెల్స్ మోగించింది. చైనా, పాకిస్తాన్ నుంచి ఇండియాకు ముప్పు పొంచి ఉందని నివేదిక పేర్కొంది. భారత్ ఎదుర్కొంటున్న రెండు ముఖ్యమైన భద్రతా సవాళ్లను కూడా ప్రస్తావి ంచింది. చైనా, పాక్.. భారత్‌కు వ్యతిరే కంగా తమ సైనిక సామర్థ్యాలను ఆధునీకరించడానికి, విస్తరించడానికి చేస్తున్న ప్రయత్నాలను నొక్కి చెబుతుంది.ఆపరేషన్ సిందూర్ తర్వాత వచ్చిన ఈ నివేదిక భారత్ అభివృద్ధి చెందుతున్న రక్షణ వైఖరిని అంచనా వేస్తుంది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత్ ప్రపంచ స్థాయిని బలోపేతం చేయడం, దాని సైనిక బలాన్ని బలోపేతం చేయడం, చైనా పెరుగుతున్న ప్రభావాన్ని ఎదుర్కోవడంపై దృష్టి పెట్టే అవకాశం ఉందని ఇది పేర్కొంది. భారత్ చైనాను తన ప్రాథమిక వ్యూహాత్మక ప్రత్యర్థిగా చూస్తుండగా, మే మధ్యలో ఇటీవల సరిహద్దు శత్రుత్వాలు ఉన్నప్పటికీ, పాకిస్తాన్‌ను నిరంతర శత్రువుగా చూస్తున్నారని నివేదిక పేర్కొంది.పాకిస్తాన్ సైనిక ఆధునీకరణసరిహద్దు ఉద్రిక్తతలను నిర్వహించడం, తెహ్రిక్-ఇ తాలిబన్ పాకిస్తాన్, బలూచ్ తిరుగుబాటుదారుల వంటి సమూహాల నుండి దేశీయ ఉగ్రవాద ముప్పులను ఎదుర్కోవడం, దాని అణ్వాయుధ సామర్థ్యాలను అభివృద్ధి చేయడం వంటి రాబోయే సంవత్సరంలో పాకిస్తాన్

## తెలంగాణ ప్రజలకు బిగ్ అలెర్ట్
### వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ



**హైదరాబాద్** :తెలంగాణ ప్రజలకు బిగ్ అలెర్ట్. పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. రేపు, ఎల్లుండి కూడా రాష్ట్రం లోని అన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఈ మేరకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది వాతావరణ శాఖ.పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. రేపు, ఎల్లుండి రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని స్పష్టం చేసింది.రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాల్లో గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగం కలిగిన ఈదురు గాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని పేర్కొంది.బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఆదిలాబాద్, నిజామాబాద్, సిరిసిల్ల, జగిత్యాల, మెదక్, సంగారెడ్డి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. రేపు, ఎల్లుండి కూడా భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అంతేకాక రానున్న మూడు రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం

## పొటాష్ మైనింగ్ వైపు భారత్ అడుగులు..
## కిషన్ రెడ్డి కీలక ప్రకటన

**హైదరాబాద్** :ఖనిజ సంపదలో కీలకమైన మైలురాయిను విజయవంతంగా అధిగమించింది భారత ప్రభుత్వం. తొలిసారిగా పొటాష్ బ్లాక్ వేలం నిర్వహించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత్ ఖనిజాల అన్వేషణ విజయవంతంగా అడుగులు వేస్తోందని కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. విదేశీ దిగుమతులపై ఆధారపడకుండా, స్వయం సమృద్ధిని సాధిస్తున్నామని మంత్రి తెలిపారు.
కేంద్ర గనుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్లిష్టమైన ఖనిజ బ్లాకుల ఐదో విడత వేలం విజయవంతంగా ముగిసింది. వేలానికి ఉంచిన 15 బ్లాకులలో 10 బ్లాకుల వేలం విజయవంతంగా జరిగింది. ఈ 10 బ్లాకులలో గ్రాఫైట్, ఫాస్ఫరైట్, ఫాస్ఫేట్, అరుదైన భూమి మూలకాలు వనాడియం వంటి కీలకమైన, వ్యూహాత్మక ఖనిజాలు ఉన్నాయి.



మొదటిసారిగా, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లలో విస్తరించి ఉన్న పొటాష్, హాలైట్ ఉన్నాయి. దీనితో, కేంద్ర ప్రభుత్వం వేలం వేసిన మొత్తం బ్లాకుల సంఖ్య 34కి చేరుకుంది.భారత సర్కార్ తొలిసారిగా పొటాష్ బ్లాక్ వేలం నిర్వహించింది. ఇది దేశీయ పొటాష్ వనరులను వెలికితీయడంలో ఒక ప్రధాన ముందడుగుగా నిలుస్తుంది. దీంతో దేశంలో పొటాష్ మైనింగ్‌ను ఉత్ప్రేరకపరచడం, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, వ్యవసాయ రంగానికి మద్దతును బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. ఈ మైలురాయి రాజస్థాన్ రాష్ట్రంలో కీలకమైన, వ్యూహాత్మక ఖనిజ బ్లాక్ యొక్క మొట్టమొదటి విజయవంతమైన వేలాన్ని కూడా సూచిస్తుంది.దేశంలో కీలకమైన ఖనిజాల అన్వేషణపై కూడా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఆధ్వర్యంలోని గనుల మంత్రిత్వ శాఖ దృష్టి సారించింది. దేశంలో కీలక ఖనిజాలలో స్వయం సమృద్ధిని పెంపొందించడానికి ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా కీలక

## నా నిర్ణయం ఇదే..
## కేసీఆర్ కు తెగేసి చెప్పిన కవిత



**హైదరాబాద్** :బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత పోరు కొనసాగుతూనే ఉంది. పార్టీలో తనకు ప్రాధాన్యత దక్కటం లేదని, తన పైన కుట్రలు చేస్తున్నారని బాహాటంగా వాపో యిన కవిత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు రాసిన లేఖ బయటకు రావడంతో ఆ లేఖ ఎలా బయటకు వచ్చిందో చెపా ్పలంటూ కవిత డిమాండ్ చేశారు. కెసిఆర్ దేవుడు, కేసీఆర్ చుట్టూ ఉన్న వాళ్ళే దెయ్యాలు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.రసవత్తరంగా బీఆర్ఎస్ రాజకీయంఒకరకంగా అన్న కేటీఆర్ ను టార్గెట్ చేసిన కవిత తనదైన వ్యాఖ్యలు చేశారు. ఇక కవిత వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన కేటీఆర్ అంతర్గత విషయాలను అంతర్గతంగా చర్చించాలంటూ ఇన్ డైరెక్ట్ గావ్యాఖ్యానించారు. ఆపై కవిత కొత్త పార్టీ పెడతారని జరుగుతున్న చర్చ, తెలంగాణ జాగృతి నేతలతో కవిత నిర్వహిస్తున్న సమావేశాలు వెరసి బి ఆర్ ఎస్ రాజకీయం రసవత్తరంగా మారింది.మొన్నటికి మొన్న కేటీఆర్, కెసిఆర్ తో భేటీ అయ్యి కవిత వ్యవహారం పైన చర్చించారు. ఆ తర్వాత పార్టీ ముఖ్య నేతలకు కవిత వ్యవహారం పైన ఎవరూ మాట్లాడవద్దని అంతర్గతంగా సూచించారు. ఇక అన్న చెల్లెలు పంచాయితీపైన తెలంగాణ రాజకీయాలలో రచ్చ కొనసాగుతున్న వేళ, బీఆర్ఎస్ పార్టీలోను గందరగోళ వాతావరణం చోటు

## మరోసారి అమెరికాలో విజృంభిస్తున్న కరోనా మహమ్మారి
## 7 రోజుల్లో 350 మరణాలు

**అమెరికా:**కరోనా రీఎంట్రీ కలకలం రేపుతోంది. అది కొత్త రూపంలో పంజా విసురుతోంది. ప్రపంచ వ్యాప్తంగా కొవిడ్ కేసులు పెరుగుతున్నాయి. ఇటు భారత్ పాటు అమెరికాలో కోవిడ్ -19 కేసులు పెరుగుతున్నాయి. అమెరికాలో కరోనా ధాటికి గత వారం రోజుల్లో వందలాది మందిని ప్రాణాలు కోల్పో యారు. ప్రస్తుతం పరిస్థితి మునుపటిలా దారుణంగా లేనప్పటికీ, కరోనా పూర్తిగా పోలేదని ఖచ్చితంగా స్పష్టమైంది. గత కొన్ని వారాలుగా మన దేశంలోని వివిధ ప్రాంతాల నుండి కరోనా కేసులు నమోదవుతున్నాయి.కొవిడ్-19 మళ్లీ డేంజర్‌బెల్స్ మోగిస్తోంది. దేశవ్యాప్తంగా వందలాది కరోనా కేసులు నమోద వుతున్నాయి. కేరళలో 430కి పెరిగిన యాక్టివ్ కేసులు. మహా రాష్ట్రలో 209, ఢిల్లీలో 104, గుజరాత్‌లో 83.. తమిళనాడులో 69, కర్నాటకలో 47, ఉత్తరప్రదేశ్‌లో 15, పశ్చిమ బెంగాల్‌లో 11 యాక్టివ్ కేసులు ఉన్నట్లు కేంద్ర వైద్యారోగ్య శాఖ తెలిపింది. ఇటు తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో కరోనా కేసులు నమోదు



అవుతుండగా.. నోయిడాలో 9 కరోనా కేసులు రికార్డ్ అయ్యాయి. గణాంకాలే కాదు, కరోనా మరణాలు కూడా మరో సారి భయాన్ని పెంచాయి. ఇప్పటివరకు 7 మంది మహమ్మారి బారిన పడి ప్రాణాలు కోల్పోయారు. అయితే వారి మరణానికి కారణం కరోనా లేదా మరేదైనా వ్యాధి కాదా అనేది స్పష్టంగా లేదు.దేశంలో కరోనా కేసులు పెరుగుతుండడంతో అన్ని రాష్ట్రాలను కేంద్రం అలర్ట్ చేసింది. ముందు జాగ్రత్తగా ఆస్పత్రులు సిద్ధం చేయాలని ఆదేశించింది. అయితే.. ఆయా రాష్ట్రాల్లోని కరోనా బాధితులకు స్వల్ప లక్షణాలు మాత్రమే ఉన్నాయని కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. బాధితుల్లో ఎక్కువ మంది ఇంట్లోనే చికిత్స తీసుకుంటున్నట్లు తెలిపింది. భయపడాల్సిన అవసరం లేదని సూచించింది. అదేవిధంగా, థాయిలాండ్‌లో పరిస్థితి మరింత దిగజారుతున్నట్లు కనిపిస్తోంది, ఇక్కడ కేవలం ఒక వారంలోనే 50 వేలకు పైగా కొత్త కరోనా కేసులు నమోదయ్యాయి.మరోవైపు, అమెరికాలో కరోనా ఇప్పటికీ ప్రాణాలను బలిగొంటోంది. గత వారం 350 మంది అమెరికన్లు కోవిడ్-19 కారణంగా మరణించారని సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ తెలిపింది. ఈ సంఖ్య మునుపటి కంటే తక్కువగా ఉంది. కానీ ఆందోళన కొనసాగుతోంది. అనే కొత్త సబ్-వేరియంట్ అమెరికా, సింగపూర్, హాంకాంగ్‌లతో సహా

## టీడీపీ మహానాడుపై పవన్ కళ్యాణ్ ఓ రేంజ్ లో ప్రశంసలు

**కడప జిల్లా** :ఈరోజు తెలుగుదేశం పార్టీ వైఎస్ఆర్ కడప జిల్లా వేదికగా మహానాడు నిర్వహించింది . దేవుని కడపలో జరుగుతున్న మహానాడు చరిత్ర సృష్టిస్తుందని టిడిపి అధినేత ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ మహానాడు దశ, దిశ నిర్దేశిస్తుందని ఆయన పేర్కొన్నారు. మహానాడులో చర్చించనున్న కీలక అంశాల పైన ఏపీ డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తనదైన శైలిలో స్పందించారు.
మహానాడు ఒక చారిత్రక, రాజకీయ వేడుక: పవన్ కళ్యాణ్‌తెలుగుదేశం పార్టీ ప్రతి సంవత్సరం నిర్వహించే మహానాడు ఒక చారిత్రక, రాజకీయ వేడుక అని, అటువంటి పండుగ వాతావరణంలో నేడు కడపలో ప్రారంభమైన మహానాడుకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. తన తరపున జనసేన పార్టీ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు అంటూ పేర్కొన్న ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు పవన్ కళ్యాణ్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్



తెలంగాణ రాష్ట్రాలలో పార్టీకి సేవలందిస్తున్న రెండు రాష్ట్రాల అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, బక్కని నరసింహులుకు పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు.
తెలుగుదేశం పార్టీ నిర్వహించే మహానాడుకు చాలా ప్రాధాన్యత ఉందని, మహానాడు అనే పదం విన్న, చదివిన వెంటనే గుర్తుకు వచ్చేది తెలుగుదేశం పార్టీ నే అని ఆయన అన్నారు. అంతగా తెలుగు వారి గుండెల్లో స్థిరపడిపోయింది మహానాడు అని తెలిపారు. మూడు రోజుల పాటు ప్రజాసేవ, ప్రజా ప్రయోజనాల పరమావధిగా జరుపు తున్న ఈ వేడుకలో చర్చిం చనున్న ఆరు అంశాలు ప్రశం సనీయంగా ఉన్నాయని పవన్ కళ్యాణ్ పేర్కొ న్నారు.యువ గళం, కార్యకర్తే అధినేత, స్త్రీ శక్తి, పేదల ప్రగతి, సామాజిక న్యాయం, అన్నదాతకు అండ వంటి అంశాల పైన ఈ మహానాడులో చర్చించి అందుకు తగిన విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని నిర్ణయించడం అభినందనీయమని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇక మహానాడు ప్రాంగణం పసుపు వర్ణంతో ముస్తాబై శోభాయమానంగా కనువిందు చేస్తోందని ఆయన అన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ మహానాడు వేడుక విజయవంతంగా జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్

### ఫ్యామిలీ పంచాయతీ మధ్యలో
## విదేశీ పర్యటనకు వెళ్లిన కేటీఆర్



**హైదరాబాద్** :తెలంగాణలో మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కుటుంబ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే గత అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం.. ఆ తర్వాత ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోవడం నేతల్ని కలవ రపెడుతున్న అంశం. ఇందుకు తోడు నేతలు వరుసగా వలస బాట పడుతుం డడం, కేసీఆర్ ఫామ్ హౌస్ కి పరిమితం అవ్వడం చూస్తే కారు పార్టీ కాస్త షెడ్డుకి చేరిందా అనే అనుమానాలు రేకెత్తాయి. ఈ పరిస్థితుల్లోనే మళ్లీ కేసీఆర్ ఇప్పుడిప్పుడే యాక్టివ్ అవుతున్నారు అనే తరుణంలో ఆయన కుమార్తె, మాజీ ఎంపీ కవిత లేఖ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది.బీఆర్ఎస్ పార్టీలో పరిస్థితులను వివరిస్తూనే పాజిటివ్ లతో పాటు నెగిటివ్ విషయాలను సైతం లేఖ ద్వారా స్పష్టం చేయడం సొంత పార్టీ నేతలకు సైతం షాక్ ఇచ్చింది. ఏపీలో జగన్ పై షర్మిల రివర్స్ అయినట్టు.. ఇక్కడ ఉదా కేటీఆర్ పై కవిత రివర్స్ కాబోతున్నారని.. త్వరలోనే సొంతంగా పార్టీ పెట్టబోతున్నారని జోరుగా ప్రచారం నడుస్తోంది. అయితే ఈ విషయంపై స్పందించని కేటీఆర్.. ఇండైరెక్ట్ గా మాత్రం పార్టీ వ్యవహారాలను బహిరంగంగా చర్చించాల్సిన అవసరం లేదన్నట్టు వ్యాఖ్యానించారు.ఈ క్రమంలోనే కేటీఆర్ లండన్, అమెరికా పర్యటన కోసం హైదరాబాద్ నుంచి బయలుదేరి వెళ్లడం హాట్ టాపిక్ అవుతోంది. ఈ పర్యటనలో ఆయన అమెరికాలో జరగనున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొననున్నట్టు చెబుతున్నారు. జూన్ 1న డల్లాస్‌లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరవుతారని.. అందుకోసం భారీ ఏర్పాట్లు

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
బుధవారం, మే 28 2025

# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకే మండల కమిటీలు

**క్యాంప్ కార్యాలయంలో నెహ్రూ వర్ధంతి వేడుకలు పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు**



**మెదక్ మే 27 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకే మండలాల కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుంది కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నెహ్రూ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఫిషరిస్ చైర్మెన్, కమిటీ అబ్జర్వర్ మెట్టు సాయికుమార్, జాతీయ కార్యదర్శి ఊట్ల వరప్రసాద్ ల సమక్షంలో వివిధ మండలాలకు సంబంధించిన కమిటీ నాయకుల పేర్ల జాబితాను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, వివిధ మండలాల నాయకులు బొజ్జ పవన్, సుప్రభాత్ రావ్, బ్లాక్ కాంగ్రెస్ మెదక్ అధ్యక్షులు హాఫీజ్ మోల్సాబ్, రమేశ్ రెడ్డి, తాజా మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మేడి మధుసూదన్ రావు, తాజా మాజీ కౌన్సిలర్ లు దుర్గప్రసాద్, లింగం, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు గోవింద్, శంకర్, హావేలి ఘణపురం మండల అధ్యక్షులు లక్కరు శ్రీనివాస్, అశోక్ రెడ్డి, ఉమర్, మైసన్, మన్సూర్, బానీ, రాగి అశోక్, శివ రామక్రిష్ణ, అమరసేనా రెడ్డి, హరిత, స్వరూప, ఆరీఫ్, నాగరాజు లతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# అతిభారి వర్షానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**కాంగ్రెస్ పార్టీ చేగుంట ఓబిసి మండల అధ్యక్షుడు అన్నం ఆంజనేయులు.**



**చేగుంట, మే 27,మెదక్ టుడే న్యూస్:** చేగుంట మండలం దుబ్బాక నియోజకవర్గం చేగుంట మండల ప్రజలు అతిభారి వర్షానికి అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ ఓబిసి మండల పార్టీ అధ్యక్షుడు అన్నం ఆంజనేయులు అన్నారు. కరెంటు స్తంభాల దగ్గరికి వెళ్లకుండా, ఇంట్లో స్విచ్లు చూసుకుంటూ వేయాచెరువులు కుంటలు నిండుతున్నాయని చూడడానికి వెళ్ళినప్పుడు జాగ్రత్తగా వుడాలి అత్యవసరమైతేనే తప్ప బయటకు రావాలి, ఎవరు బయటకు వెళ్ళకూడదు, పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు.

## తెలంగాణలో భారీ వర్షం.. అత్యధికంగా కరీంనగర్‌లో

# 11.4 సెంటీమీటర్ల వర్షాపాతం




**హైదరాబాద్** తెలంగాణలో మంగళవారం సాయంత్రం నుంచి రాత్రి పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. కరీంనగర్, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట, మహబూబాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాపాతం నమోదైంది. అత్యధికంగా కరీంనగర్ జిల్లా ఖాసింపేటలో అత్యధికంగా 11.4 సెంటీమీటర్ల వర్షాపాతం రికార్డయ్యింది. నాంపల్లి (సిరిసిల్ల) 10.5, తిరుమలాపూర్ (జగిత్యాల) 10.1 సెంటీమీటర్లు, మల్లూరు (ములుగు)లో 9.9, ఫణిగిరి (సూర్యాపేట) 9.3 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ పేర్కొంది. గూడూరు (జనగామ)లో 8.8, జాజిరెడ్డిగూడెం (సూర్యాపేట) 8.5, మర్రిగడ్డ (సిరిసిల్ల)లో 8.4 సెంటీమీటర్లు వర్షం కురిసిందని టీజీడీపీఎస్ పేర్కొంది.ఆదిలాబాద్ అర్బన్ 7.7, మల్యాల (మహబూబాబాద్) 7.5, జైనద్ (ఆదిలాబాద్) 7.4, నిజామాబాద్ (సిరిసిల్ల)లో 7.4 సెంటీమీటర్లు, పెగడపల్లి (జగిత్యాల) 7.2, గుండాల (కొత్తగూడెం) 7.1, బొరాజ్ (ఆదిలాబాద్) 7.1, ఆవునూరు (సిరిసిల్ల) 6.9, బోయినపల్లి (సిరిసిల్ల) 6.5, పెద్దకొడపగల్ (కామారెడ్డి) 6.4, కొత్తగూడ (మహబూబాబాద్) 6.4, కిష్టారెడ్డిపేట (సంగారెడ్డి) 6.4 వర్షాపాతం నమోదైంది. మరో వైపు తెలంగాణలో నైరుతి రుతుపవనాలు విస్తరిస్తున్నాయి. పశ్చిమ మధ్య బంగాళా ఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కొనసాగు తుండడంతో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. బుధ, గురువా రాల్లోనూ పలుచోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# రోడ్డుపై చెత్త వేయవద్దన్నందుకు పారిశుద్ధ్య కార్మికులపై దాడి



**రామంతాపూర్, మే 27 :** హైదరాబాద్ హబ్సిగూడ డివిజన్ రాంరెడ్డి నగర్‌లో ఓ వ్యక్తి రెచ్చిపోయాడు. రోడ్డుపై చెత్త వేయవద్దు అని అన్నందుకు పారిశుద్ధ్య కార్మికులు, సూపర్‌వైజర్‌పై దాడి చేశారు. దీనిపై పారిశుద్ధ్య కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.రాంరెడ్డినగర్‌లో మంగళవారం ఉదయం పారిశుద్ధ్య కార్మికులు రోడ్లు ఊడుస్తున్నారు. ఆ సమయంలో ఓ వ్యక్తి బకెట్‌తో చెత్తను తెచ్చి రోడ్డుపై పోసేందుకు చూశాడు. హైదరాబాద్ హబ్సిగూడ డివిజన్ రాంరెడ్డి నగర్‌లో ఓ వ్యక్తి రెచ్చిపోయాడు. రోడ్డుపై చెత్త వేయవద్దు అని అన్నందుకు పారిశుద్ధ్య కార్మికులు, సూపర్‌వైజర్‌పై దాడి చేశారు. దీనిపై పారిశుద్ధ్య కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇది గమనించిన జీహెచ్‌ఎంసీ సూపర్‌వైజర్ శ్రీనివాస్ చెత్త వేయవద్దని కోరారు. దీంతో కోపోద్రిక్తుడైన సదరు వ్యక్తి.. అక్కడే చెత్తను పారబోసి మున్సిపల్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, కార్మికులు సుజాత, జానకి, దేవిని దుర్భాషలాడి, దాడి చేశాడు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన పారిశుద్ధ్య కార్మికులు.. సదరు వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ మండిపడ్డారు. పారిశుద్ధ్య కార్మికులపై దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఈనెల 31న ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సదస్సును విజయవంతం చేయండి. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెట్లపల్లి యాదగిరి కోరారు



**మెదక్ మే 27 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** మహా జననేత మాదిగల సూర్యుడు అభినవ అంబేద్కర్ పద్మశ్రీ గౌరవ మందకృష్ణ మాదిగ గౌరవప్రదమైన పద్మశ్రీ అవార్డు అట్టడుగు వర్గాలకు గౌరప్రమైన పద్మశ్రీ అవార్డు అని భావిస్తున్నాం ఢిల్లీ నుండి రాష్ట్రపతి చేతుల మీదగా తీసుకొని వరంగల్ కు వస్తున్న సందర్భంగా 31 05 2025 రోజున వరంగల్ కు విచ్చేయుచున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగకి భారీ ఎత్తున గణ స్వాగతం పలకాలని గ్రామ గ్రామా నుండి ఎమ్మార్పీఎస్ అనుబంధ సామాజిక సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిస్తున్నాం మెదక్ జిల్లా నుండి అన్ని మండల కేంద్రాల నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాం ఇట్టి కార్యక్రమానికి జన సమీకరణ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మహిళ అనుబంధ సంగాల నాయకులు చొరవ తీసుకొని ఇట్టి కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు ముందుండి వారి వారి మండలాల నుండి అధిక సంఖ్యలో జన సమీకరణ చేసుకొని మంద కృష్ణ మాదిగ కి ఘన స్వాగతం పలకాలని తెలియజేస్తున్నాం ఇందులో భాగంగానే ఈరోజు మెదక్ జిల్లా కేంద్రమైన ఐబి గెస్ట్ హౌస్ లో ఎమ్మార్పీఎస్ ముఖ్యుల సమావేశం సందర్భంగా ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు అస్తరుగళ్ల బాల రాజ్ సీనియర్ నాయకులు కొమ్ముశేకులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ మాదిగ దండోరా పోరాట ఫలితంగా సాధించిన ఎస్సీ షెడ్యూల్ కులాల రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలు చిట్టచివరి ఉపకులాలైన సామాన్య ప్రజలకు. అందేవిధంగా కార్యచరణ రూపొందించుకొని భవిష్యత్తులో రిజర్వేషన్లు మరింత పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ప్రవేట్ రంగాల్లో కూడా రిజర్వేషన్లు యధావిధిగా అమలు పరచాలన్నారు.పాపన్నపేట్ దండోల్ల సామెల్ మాదిగ హవేలి ఘనాపూర్ మండల అధ్యక్షులు మాది సంజీవులు మాదిగ మెదక్ మండల అధ్యక్షులు చెవిటి గట్టయ్య నిజాంపేట మండల అధ్యక్షులు కొమ్మాట అమర్ మాదిగ కొమ్మాట రాజు తదితరులు పాల్గొన్నారు


# ప్రాధాన్యత కార్యక్రమాల అమలు లో కలెక్టర్ లు కీలక పాత్ర పోషించాలి సీఎం రేవంత్ రెడ్డి






**మెదక్ మే 27 మెదక్ టుడే న్యూస్** పేదలకు చుట్టంలా భూ భారతి చట్టం పని చేస్తుంది ధాన్యం కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు మీడియాకు అందించాలి అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలి మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు టోకెన్ ద్వారా ఉచిత ఇసుక సరఫరా జూన్ 3 నుండి జూన్ 20 వరకు అన్ని మండలాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలినకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలీ వానాకాలం ముందస్తు సాగు రైతులను సన్నద్ధం చేయాలి వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలుఅకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతుల పంట వివరాలు సమర్పించాలి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు లో కలెక్టర్ లు కీలక పాత్ర పోషించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గతం కంటే దాదాపు 22 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ తక్కువ సమయంలో కొనుగోలు పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి అభినందించారు. 90 శాతం పైగా రైతులు ధాన్యాన్ని విక్రయించి సంతోషంగా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి రుతు పవనాలు ముందుగా వచ్చిన కారణంగా కల్లాల వద్ద ధాన్యం తడిసిపోవడంతో కొంత మంది రైతులు ఇబ్బందుల్లో ఉన్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని అన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. 10 లక్షల 50 వేల మంది రైతుల దగ్గర్నుంచి 64 లక్షల మెట్రిక్ టన్నుల పైగా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వం చేసిన మంచి పనిని చెప్పుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం మెరుగ్గా పనిచేస్తున్నప్పటికీ బలంగా జరుగుతున్నాయని, వీటిని తిప్పికోట్టాల్సిన అవసరం మనందరి పై ఉందని అన్నారు. జిల్లాలో వచ్చే వ్యతిరేక వార్తలలో సత్యాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల పై ఉందని అన్నారు. గత 3 సంవత్సరాల ధాన్యం కొనుగోలు వివరాల తో కలెక్టర్ రెగ్యులర్ గా సర్క్యులేట్ చేయాలని సీఎం ఆదేశించారు.జిల్లాలో ఉన్న రైస్ మిల్లులను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా రైతులకు అన్యాయం చేయాలని మిల్లర్లు చూస్తే వెంటనే యాక్షన్ తీసుకోవాలని సీఎం సూచించారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల పరిహారం అందించేందుకు నివేదిక తయారు చేసి ప్రతిపాదనలు పంపాలని ముఖ్యమంత్రి తెలిపారు.వర్షాలు ముందుగా రావడం వల్ల వ్యవసాయ శాఖ తన ప్రణాళిక లలో మార్పులు చేసుకోవాలని, రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు.భూ భారతి చట్టం ముందస్తుగా 4 పైలెట్ మండలాలను ఎంపిక చేసుకున్నామని, అనంతరం ప్రతి జిల్లాలో ఒక మండలానికి పైలట్ గా ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రజల నుండి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించాలని సీఎం తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ ప్రజలను భూతం లా పీడించిందని, భూ భారతి చట్టం పేదలకు చుట్టంలా పని చేస్తుందని సీఎం తెలిపారు. పైలెట్ మండలాలో వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మిగిలిన ప్రాంతాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు 3వ విడత భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని మండలలలో నిర్వహించాలని, దీనికి కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించడంతో పాటు భూ భారతి చట్టం పై అవగాహన కల్పించాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో ప్రభుత్వ పనితీరు కనిపిస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. జిల్లా కలెక్టర్ లు పూర్తి స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పర్యవేక్షించాలని అన్నారు. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలను కలెక్టర్లు నియమించాలని, మేస్త్రీ చార్జిలు, నిర్మాణ పరికరాల ధరల నియంత్రణ ఉండాలని, అడ్డుగోడలు ధరలతో పేదలను మోసం చేయకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్ధిదారులకు టోకెన్ జారీ చేసి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అన్నారు. అక్రమ ఇసుక రవాణాను ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రోత్సహించే ఆస్కారం లేదని, ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక దోపిడీ జర్గకుండా జాగ్రత్త వహించాలని సీఎం సూచించారు. మహిళా సంఘాలు, యువత ద్వారా ఇటుక సెంట్రింగ్ యూనిట్ల తయారీ కేంద్రాల ఏర్పాటు చేయాలని సీఎం తెలిపారు.తక్కువ ధరతో నాణ్యమైన ఇండ్లు నిర్మాణం చేసేందుకు అనేక కొత్త పద్ధతులు, సాంకేతికత వచ్చాయని , వీటిని లబ్ధిదారులకు తెలియజేయాలని సీఎం తెలిపారు. మండల కేంద్రాలు నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల పరిశీలించేలా కార్యక్రమాలు రూపొందించాలని సీఎం తెలిపారు.జిల్లా కలెక్టర్లు, ఇంచార్జి మంత్రులు మే 29,30 తేదీలలో క్షేత్రస్థాయిలో పర్యటించి వానాకాలం సాగు ఏర్పాట్లు, నకిలీ విత్తనాలు, ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల, భూ భారతి పై రిపోర్టు తయారు చేసి జూన్ 1 నాటికి సమర్పించాలని అన్నారు. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలో ముందస్తు సాగు జరిగేలా రైతులను ప్రోత్సహించాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మే 26,2025 నాటికి యాసంగి సీజన్ లో ప్రభుత్వం 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని, గత సంవత్సరం యాసంగి లో కొనుగోలు చేసిన ధాన్యం కంటే 22 లక్షల మెట్రిక్ టన్నుల అధికంగా కొనుగోలు చేయడం పట్ల మంత్రి అధికారులకు అభినందనలు తెలిపారు. యాసంగి ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరుకుందని, అకాల వర్షాల కారణంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు పెద్ద ఎత్తున ధాన్యం వచ్చే అవకాశం ఉందని, వీటిని పూర్తి స్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మంత్రి తెలిపారు.ధాన్యం రవాణా నిమిత్తం సమస్యలు రాకుండా రవాణా, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి అవసరమైన వాహనాలు అందుబాటులో పెట్టాలని, రైస్ మిల్లర్లు సహకరించని పక్షంలో ఇంటర్మీడియట్ గోదాములకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద ఎక్కడా హామాలీల కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు ధాన్యం చెల్లింపులు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల లోగా పూర్తి చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశం పై ఎటువంటి వ్యతిరేక వార్తలు వచ్చినప్పటికీ ఆ వార్తను విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, తప్పుడు వార్తలు ప్రచారంలో ఉంటే వెంటనే ఖండించాలని మంత్రి ఆదేశించారు.రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో 15 శాతం మాత్రమే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, మిగిలిన ఇండ్ల పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇందిరమ్మ ఇండ్లలో పైలెట్ గ్రామాల్లో మంజూరు చేసిన ఇండ్లు మినహాయించి మిగిలిన ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, ఇప్పటి వరకు లక్షా 30 వేల మంది లబ్ధిదారులను అర్హులుగా ఎంపిక చేసినట్లు రిపోర్ట్ ఉందని మంత్రి తెలిపారు.భూ భారతి చట్టం కింద పైలెట్ మండలాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించి జూన్ 2 నాడు పట్టాలు పంపిణీ చేయాలని అన్నారు. అసైన్మెంట్ భూముల సంబంధించి విక్రయం జరిగిన భూముల సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాల ప్రభుత్వం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు జిల్లాల్లో శిక్షణ అందించే కార్యక్రమం ప్రారంభించామని, ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, మే నెలలోనే వర్షాలు రావడం చాలా సంతోషకరమైన అంశమని అన్నారు. వానాకాలం పంట సాగు వ్యవసాయ శాఖ సన్నద్ధం కావాలని, విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రతి జిల్లాలో టాస్క్ ఫోర్స్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి విత్తనాల విక్రయం పర్యవేక్షించాలని, ఎక్కడా నకిలీ విత్తనాలు అమ్మకం జర్గవద్దని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ, రుతుపవనాలు వస్తున్న నేపథ్యంలో పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వానాకాలం పంట సాగు కోసం రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టాలని, అకాల వర్షాల నుంచి రైతులను కాపాడేందుకు ముందస్తు సాగు ప్రోత్సహించాలని అన్నారు.ఈ వీడియో సమావేశంలో మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, డి ఎం సివిల్ సప్లై సురేష్ రెడ్డి, అగ్రికల్చర్, రెవెన్యూ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు

# దూద్ బావి పాఠశాలకు దారి క్లియర్.. ప్రధానోపాధ్యాయుడి శాంతియుత దీక్షతో స్పందించిన ప్రభుత్వం



**అడ్డగుట్ట, మే 27 :** చిలకలగూడ దూద్ బావి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఎట్టకేలకు దారి క్లియర్ అయింది. పాఠశాలకు దారిని ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ రెడ్డి సోమవారం సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ కార్యాలయం ఎదుట చేపట్టిన శాంతియుత దీక్షకు ప్రభుత్వం స్పందించింది. దీంతో సదరు ప్రహరీ గోడను తక్షణమే తొలగించి పాఠశాలకు దారిని ఏర్పాటు చేయాలని హైడ్రా అధికారులకు, టౌన్ ప్లానింగ్ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు మంగళవారం పాఠశాల దారికి అడ్డుగా ఉన్న గోడను తొలగించారు.విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలనే శాంతియుత దీక్ష చేపట్టాను..చిలకలగూడ దూద్ బావి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు దారి లేకపోవడంతో గత కొంతకాలంగా విద్యార్థులు పడుతున్న బాధను చూసే సమస్య పరిష్కారానికి ఎలాగైనా ముందడుగు వేయాలన్న సంకల్పంతోనే శాంతియుత దీక్ష నిర్ణయాన్ని తీసుకోవడం జరిగిందని మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. సదరు సమస్య పరిష్కారం కోరుతూ గతంలో జిహెచ్‌ఎంసి ఉన్నతాధికారులకు, పాలకులకు పలుమార్లు వినతి పత్రాలను సమర్పించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అయినా కూడా వారి నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో విద్యార్థుల అవస్థలను దృష్టిలో పెట్టుకొని సమస్యను పరిష్కరించడం కోసం తాను ముందడుగు వేసి దీక్షను చేపట్టినట్లు ఆయన తెలిపారు.కోర్ట్, ఇంజక్షన్ ఆర్డర్లు ఇప్పుడు ఏమయ్యాయి..?పాఠశాలకు దారిని ఏర్పాటు చేయాలని గతంలో జిహెచ్‌ఎంసి అధికారులకు వినతి పత్రాలు సమర్పిస్తే కోర్టు జోక్యం ఉందని, ఇంజక్షన్ ఆర్డర్లు ఉన్నాయని సంబంధిత అధికారులు సమస్యను దాటవేస్తూ వచ్చారని సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ తెలిపారు. నిన్న ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ రెడ్డి శాంతియుత దీక్షతో ఒక్కరోజులో ఆగమేఘాలమీద హైడ్రా, టౌన్ ప్లానింగ్ అధికారులు సదరు ప్రహరీ గోడను కూల్చి వేశారని, ఇప్పుడు ఇంజక్షన్ ఆర్డర్లు అధికారులకు అడ్డు రాలేదా అని ఆయన ప్రశ్నించారు. దీన్నిబట్టి ఇంతకాలం అధికారులు కావాలనే సమస్యను పరిష్కరించకుండా కాలయాపన చేశారని స్పష్టం తెలుస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పట్ల అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, ఆమ్యామ్యాలకు అలవాటు పడి ప్రజా సమస్యలను గాలి వదిలేయడం సరికాదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
బుధవారం, మే 28 2025

## పాక్‌లో 2.2 కిలోమీటర్ల దూరం చొచ్చుకెళ్లి దాడులు..
# భారత్ దెబ్బకు పారిపోయిన పాక్ రేంజర్లు




**పహల్గాం** ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' ను విజయవంతంగా చేపట్టిన విషయం తెలిసిందే. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలను త్రివిధ దళాలు సమన్వయంతో ధ్వంసం చేశాయి. కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించి ఉగ్రమూకల పనిపట్టాయి. ఇక ఆపరేషన్‌కు సంబంధించిన దృశ్యాలను మన బలగాలు గత కొన్ని రోజులుగా ఎక్స్ వేదికగా షేర్ చేస్తున్నాయి. తమ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తూ శత్రు దేశాలకు స్ట్రాంగ్ మెసేజ్ ఇస్తున్నాయి.ఓపరేషన్ సిందూర్ వివరాలను వివరిస్తూ.. తాజాగా బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ కూడా ఆ తరహా వీడియోని పంచుకుంది. అందులో మూడు టెర్రర్ లాంచ్ ప్యాడ్‌లను ధ్వంసం చేసినట్లు చూపించింది. ఈ మేరకు పాక్‌లో 2.2 కిలోమీటర్ల దూరం చొచ్చుకెళ్లి ఉగ్రవాద స్థావరాలపై భారత సాయుధ దళాలు ఖచ్చితమైన దాడులను నిర్వహించారు. పాక్ ఆర్మీ పోస్టులపై కూడా దాడి చేసి ధ్వంసం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోలను జమ్ము ఫ్రాంటియర్‌లోని బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శశాంక్ ఆనంద్ మీడియా సమావేశంలో ప్రదర్శించారు.'మే 9, 10 తేదీల మధ్య రాత్రి సరిహద్దు సమీపంలో లష్కరే తోయిబాకు చెందిన లూని ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌ను నాశనం చేశాం. ఆర్ఎస్ పురా సెక్టార్‌కు ఎదురుగా ఉన్న మస్త్‌పూర్ అనే మరో లాంచ్‌ప్యాడ్‌ను కూడా ధ్వంసం చేశాం. భారత దళాల దాడులతో పాక్ రేంజర్లు అక్కడి నుంచి పారిపోయారు అని జమ్ము ఫ్రాంటియర్‌లోని బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శశాంక్ ఆనంద్ అన్నారు. 'సరిహద్దుల్లో మన భద్రతా దళాలు పూర్తి ఆధిపత్యం చెలాయించాయి. శత్రువుకు తీవ్ర నష్టాన్ని కలిగించాయి' అని పేర్కొన్నారు.

## చేతిలోనే పేలిన బాంబు.. దుండగుడు మృతి



**పంజాబ్** రాష్ట్రంలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. అమృత్‌సర్ బైపాస్‌లో బాంబ్ బ్లాస్ట్ జరిగింది . ఈ ఘటనలో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అమృత్‌సర్ గ్రామీణ జిల్లాలోని కాంబో పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఓ వ్యక్తి బైపాస్‌లో బాంబు అమర్చేందుకు యత్నించాడు. అదే సమయంలో అతడి చేతిలోనే అది బ్లాస్ట్ అయ్యింది. ఈ ఘటనలో దుండగుడు తీవ్రగా యాలపాలయ్యాడు. పేలుడు శబ్దంతో అక్కడికి చేరుకున్న పోలీసులు గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సదరు వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## జార్కండ్‌లో ఎన్‌కౌంటర్.. దళ కమాండర్ మృతి



**రాంచీ:** జారండ్‌లో మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు దళ కమాండర్ మృతిచెందారు. సోమవారం రాత్రి పలాము జిల్లాలోని హైదర్‌నగర్-మహమ్మద్‌గంజ్ పోలీస్ స్టేషన్ల మధ్య ఉన్న సీతాచువాన్ అటవీ ప్రాంతంలో పోలీసులు గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో జరిగిన ఎదురు కాల్పుల్లో నిషేధిత సీపీఐ మావోయిస్టు అగ్ర కమాండర్ తులసి భూనియన్ మృతిచెందినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో నితేశ్ యాదవ్ అనే మావోయిస్టు గాయపడ్డారని, అతనిపై రూ.15 లక్ష రివార్డు ఉందని చెప్పారు. కాల్పుల అనంతరం ఘటనా స్థలంలో సెల్ఫ్ లోడింగ్ రైఫిల్‌తోపాటు భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు.కాగా, జార? ఒడ్‌లోని లాతహెహార్‌లో సోమవారం మరో ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో మావోయిస్టు సభ్యుడు మనీశ్ యాదవ్ మృతిచెందాడు. అతనిపై రూ.5 లక్షల రివార్డు ఉన్నదని అధికారులు వెల్లడించారు. రూ.10 లక్షల రివార్డున్న పార్టీ జోనల్ కమాండర్ కుందన్ సింగ్ ఖర్వర్‌ను అరెస్టు చేశామని తెలిపారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్
# నమోదు సీఐ ఆదిరెడ్డి




**నల్లగొండ సిటీ, మే 27 :** ఆరుగాలం కష్టపడుతున్న రైతు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత విత్తన దుకాణ డీలర్లపై ఉందని చండూరు సీఐ ఆదిరెడ్డి అన్నారు. విత్తన డీలర్లు బాధ్యతగా వ్యవహరించి మంచి నాణ్యమైన విత్తనాలు రైతులకు సరఫరా చేయాలని సూచించారు. మంగళవారం కనగల్ మండలంలోని పలు విత్తన దుకాణాలు, ఫెర్టిలైజర్ షాపులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులకు నష్టం కలిగేలా నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరంగా కేసులు నమోదు చేయడంతో పాటు పీడీ యాక్ట్ తప్పదని హెచ్చరించారు.గతంలో నకిలీ విత్తనాల కేసుతో సంబంధం ఉన్న వారిపై నిఘా ఉంచాలన్నారు. రైతులు కంపెనీ విత్తనాలే ఎంచుకోవాలని, లేబుళ్లు, ప్యాకింగ్ లేని విత్తనాలు కొనుగోలు చేయవద్దని సూచించారు. తక్కువ ధరకు వస్తున్నాయని గ్రామాలకు వచ్చే మధ్యవర్తుల వద్ద విడి విత్తనాలు కొనుగోలు చేయొద్దని అన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్ల నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు. డీలర్లు నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి రైతులకు అంటగడితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కనగల్ ఎస్ఐ విష్ణుమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం బస్తాలు మిల్లులకు వేగంగా తరలించాలి
# కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**అర్వపల్లి, మే 27 :** ధాన్యం కాంటా వేసిన బస్తాలను మిల్లులకి వేగవంతంగా తరలించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. మంగళవా రం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని, తిమ్మాపురం-1 ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ.. లారీలను సర్దుబాటు చేసి కొనుగోలు కేంద్రాలకి పంపుతామని, నేడు సాయంత్రం లోపు కాంటా వేసిన బస్తాలను మిల్లులకి తరలించా లని సూచించారు. అకాల వర్షాలకి వడ్లు తడవ కుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకో వాలని, ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకుని వెంటనే ధాన్యం లారీలకి లోడ్ చేయాలన్నారు.ఆయా కేంద్రాల్లో రికార్డులను పరిశీలించి ఎన్ని లోడ్లు తరలించారని నిర్వాహకులని అడిగి తెలుసుకున్నారు. జాజిరెడ్డిగూడెం మండల కేంద్రం ఐకేపీ నుండి 8 వేల క్వింటాలు, తిమ్మాపురం-1 నుండి 16,950 క్వింటాల ధాన్యం మిల్లులకి ఎగుమతి చేయడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ వెంట సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డీఎం ప్రసాద్, తాసీల్దార్ యాదగిరి, ఎంపీడీఓ గోపి, సంఘం సభ్యులు, రైతులు ఉన్నారు.

# సర్పంచుల పెండింగ్ బిల్లుల సమస్యను మంత్రి సీతక్క పరిష్కరించాలి: జేపీసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్




**సంస్థాన్ నారాయణపురం, మే 27:** సర్పంచుల పెండింగ్ బిల్లుల సమస్యను మంత్రి సీతక్క వెంటనే పరిష్కరించాలని సర్పంచుల సంఘం జేపీసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ (%ాబతీజఱ ్ఘఖుఖుష్ర +శీబం%) డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నియంత పాలన నడుస్తున్నదని, ప్రభుత్వానికి వినతి పత్రాలు అందజేయడం కూడా ఒక పాపం అయిపోయిందని మండిపడ్డారు. గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందించాలని సర్పంచుల సంఘం జేపీసీ పిలిపునిచ్చింది. ఈ నేపథ్యంలో సంస్థాన్ నారాయణపురంలో సర్పంచుల ఫోరం జేపీసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసులు సర్పంచ్‌ల ఇండ్ల వద్ద కాపుగాసి అరెస్టు చేయడం చాలా దురదృష్టకరమని అన్నారు. శాంతియుతంగా గాంధీ మార్గంలో పెండింగ్ బిల్లుల పరిష్కారం చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినా పరిష్కారం చేయకపోవడంతోపాటు సర్పంచులను అర్ధరాత్రి అరెస్టు చేసి నిర్బంధించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని చెప్పారు .ప్రభుత్వానికి వినతి పత్రాలు అందజేయడం కూడా ఒక పాపమై పోయిందని, రాష్ట్రంలో నియంత పాలన నడుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతోమంది సర్పంచులు అభివృద్ధి పనులు చేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్ది అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుని మరణిస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు రూ.153 కోట్లు విడుదల చేస్తున్నామని చెప్పిన సర్పంచులకు పెండింగ్ బిల్లులు అందలేదు. కేవలం కాంట్రాక్టర్లకు ఎస్‌డీఎఫ్ బిల్లులు విడుదల చేసి, వాటిని సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు విడుదల చేశామని చెప్పుకోవడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు స్టేట్ ఫైనాన్స్ ఎస్ఎఫ్‌సీ నిధు లు ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు. సర్పంచ్‌ల పెండింగ్ బిల్లుల సమస్యను పరిష్కారం చూపకపోవడంతోపాటు అరెస్టులు చేయడం సిగ్గుమాలిన చర్య అని తెలిపారు. ఇప్పటికైనా ప్రభు త్వం, పంచాయతీరాజ్ మంత్రి సీతక్క పెండింగ్ బిల్లులపై సమీక్ష సమావేశం నిర్వహించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

# అన్ని రంగాల్లో విఫలమైన కాంగ్రెస్.. అవినీతిలో మాత్రం అద్భుత ప్రగతి సాధిస్తున్నది: మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి



**సూర్యాపేట:** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని మాజీ మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శించారు. అవినీతి విషయంలోనే అద్భుత ప్రగతి సాధిస్తున్నదని ధ్వజమెత్తారు. అన్ని శాఖల్లో కమీషన్లే వారి ఎజెండా అని మండిపడ్డారు. ఏ మంత్రి ఎంత సంపాదించాలి, సీఎం సీటుకు ఎట్లా పోటీపడాలన్న సోయి తప్ప మరొకటి లేదన్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి దోచుకునే విషయంలో పోటీపడుతున్నారని చెప్పారు. సూర్యాటలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేటీఆర్‌కు మరోసారి నోటీసులు, సిరిసిల్ల క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ మూకల దాడిని ఖండించారు.'ప్రశ్నిస్తున్న వాళ్లకు నోటీసులు ఇప్పించి బయపెట్టాలని చూస్తున్నారు. నేషనల్ హెరాల్డ్ చార్జిషీట్‌లో రేవంత్ పేరును ఈడీ పేర్కొన్నప్పటికీ.. మోదీని కలవడానికి వెళ్లడంటేనే ఆయన బుద్ధి అర్థమవుతుంది. దీనినిబట్టి రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ దోస్తీ ఎట్లుందో తెలుస్తుంది. రేవంత్ చిల్లర చేష్టలతో రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీస్తున్నాడు. అందాల పోటీలతో ప్రపంచం ముందు తెలంగాణ పరువు తీసిండు. కేటీఆర్‌కు నోటీసులిస్తే బయపడతామనుకుంటున్నారా?. ఆ నాడు కేటీఆర్ స్వయంగా 8 గంటలు కూర్చుని చెప్పిన విషయం మీకు గుర్తుకులేదా.ప్రపంచ వ్యాప్తంగా కేటీఆర్ క్రేజ్ పెరుగుతుందని రేవంత్ ఏడుస్తున్నది. తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఇతర దేశాల ఆహ్వానం మేరకు వెళ్తున్నాడని తట్టుకోలేక పోతున్నారు. వాటికీ హాజరుకాకుండా ఆపాలనే అక్కసుతోనే నోటీసులు ఇచ్చారు. నోటీసులతో చిల్లర డ్రామాలు చేస్తూ మరింత నవ్వుల పాలవుతున్నారు. చిల్లర రాజకీయాలతో బీఆర్ఎస్ కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయలేరు. 18 నెలలైనా ఇంకా బీఆర్ఎస్ మీద ఏడుపు తగ్గలేదు. కేసీఆర్ కాళేశ్వరం ఎందుకు కట్టిండో కాంగ్రెస్‌కు అవగాహన లేదు. మన నీళ్లను చంద్రబాబు తీసుకెళ్తుంటే సోయిలేదు. చిల్లర చేష్టలు మానుకొని ఇకనైనా అభివృద్ధిపై దృష్టి సారిస్తే మంచిది.సిరిసిల్ల ఘటన చిల్లర చేష్ట..ప్రోటోకాల్ చూడాల్సిన బాధ్యత ఆఫీసర్ల పని. కేటీఆర్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ చిల్లర మూకలకు ఏంపని. కేటీఆర్ క్రేజ్ ఖండాతరాలకు వ్యాపించింది. ఆ ఏడుపుతోనే తమ నాయకుడిపై చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ పనికిమాలిన చర్యలతో మరింత అభాసుపాలవుతున్నది. రేవంత్ బాసులనే తరిమికొట్టి తెలంగాణ తెచ్చినోళ్ళం. ఆయన చిల్లర చేష్టలకు భయపడతామా. తస్మాత్ జాగ్రత్త.. ఒళ్ళు దగ్గర పెట్టుకుని పనిచేయండి' అని కాంగ్రెస్ నాయకులను జగదీశ్ రెడ్డి హెచ్చరించారు.

## జూన్‌లో లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అప్పగింత : ఎమ్మెల్యే విజయరమణారావు



**పెద్దపల్లి టౌన్, మే 27 :** పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని చందపల్లి, హనుమంతుని పేట శివారులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను జూన్ నెలలో మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయనున్నట్లు పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ విజయ రమణారావు తెలిపారు.మంగళవారం చందపల్లె హనుమంతుని పేట గ్రామ శివారులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో రోడ్లు, త్రాగునీటి వసతి విద్యుత్తు సౌకర్యం లాంటి మౌలిక సౌకర్యాలు ఏ విధంగా ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి లబ్ధిదారుని పేరు మీద విద్యుత్ మీటర్ తీసుకోవడంతోపాటు జూన్ మాసంలో మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా గృహప్రవేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల గృహప్రవేశానికి కావాల్సిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇక్కడ పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఏఈ సతీష్, మాజీ కౌన్సిలర్లు బూతగడ్డ సంపత్, నూగిళ్ల మల్లయ్య, నెట్టెట్ల స్వరూప కొమురయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భూషణ వేణి సురేష్ గౌడ్, నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలి : కొండమడుగు నర్సింహ



**రాజాపేట, మే 26 :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలని, పట్టణ పేదలకు ఉపాధి పని కల్పించాలని, రోజు కూలీ రూ.600 ఇవ్వాలని, 200 రోజుల పని దినాలు కల్పించాలని కోరుతూ ఈ నెల 30న యాదాద్రి భువనగిరి కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న ధర్నాను ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు. మంగళవారం రాజపేట మండల పరిధిలోని సింగారం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎత్తివేయాలని చూస్తున్నట్లు చెప్పారు. ఉపాధి హామీలో కొత్త కొత్త జీఓలు, రూల్స్ తెచ్చి కార్మికులను ఇబ్బంది పెడుతున్నట్లు దుయ్యబట్టారు.చట్టంలో దరఖాస్తు చేసుకున్న వారికి కొత్త జాబ్ కార్డులు, భార్యాభర్తలకు గడ్డపార, తట్ట, పార, కొడవలి, గొడ్డలి వంటి పనిముట్లు ఇవ్వాలని ఉన్నా ఇవ్వడం లేదన్నారు. చట్టంలో ఉన్నట్టు వేసవి అలవెన్సులు, నాలుగు కిలోమీటర్ల దూరం దాటితే లోకల్ ఆటో చార్జీలు ఇవ్వాలన్నారు. ఆధార్ కార్డుతో లింక్, ఆన్‌లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతలు ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతి రద్దు చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇచ్చి పర్మినెంట్ చేసి జీతాలు పెంచాలన్నారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జూకంటి పౌల్ మాట్లాడుతూ వాచర్లను, సీనియర్ మేట్లను ప్రత్యేకంగా గుర్తించాలన్నారు. పని ప్రదేశంలో ప్రమాదాలు జరిగితే ఉచిత వైద్యంతో పాటు, చనిపోతే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేసియా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కటికల రామచంద్రం, ఫీల్డ్ అసిస్టెంట్ దంబడి కనకమ్మ, ఉపాధి హామీ కార్మికులు జాప మల్లేశం, ఎర్వ సబిత, బోనాల బాలలక్ష్మి, కోడేల పద్మ, ముచ్చనపల్లి మౌనిక, కటిక సంధ్య, జాప కృప, బొల్లు కవిత, బోనాల పద్మ, బోనాల అండాలు, వెంకటేశ్, ఎర్ర బాల్ రెడ్డి, జాప అనీల్, నాగమణి, ఎల్లయ్య పాల్గొన్నారు.

# రైలులో తీర్థ యాత్రలకు వెళ్దామా..? ప్రదేశాలు, ప్యాకేజీల వివరాలివే




**పెద్దపల్లి, మే27:** తీర్థ యాత్రలకు వెళ్లే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం వచ్చే నెల నుంచి 14 నుంచి 22 వరకు, జూలై 5 13వ వరకు రెండు ప్యాకేజీలుగా రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను సికింద్రాబాద్/హైదరాబాద్ నుంచి నడపనుంది.ప్యాకేజీ 1: గంగా రామాయణ పుణ్య క్షేత్ర యాత్రఈ యాత్రలో కాశీ, వారణాసి, అయోధ్య, నైమిశారణ్య, ప్రయాగరాజ్, శృంగవర్పూర్ ప్రాంతాలు దర్శించవచ్చు. ఈ యాత్ర జూన్ 14న ప్రారంభమై 22 వ తేదీ వరకు ఉంటుంది. ఒక్కరికి సాధారణ టికెట్ రూ. 16200, 3 ఏసీ రూ. 26500, 2 ఏసీ రూ. 35000 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్, భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, ఏలూరు రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి ,విజయనగరం,పలాస,బరంపూర్, భువనేశ్వర్.మీదుగా సాగుతుంది. ప్యాకేజీ 2: ఐదు జ్యోతిర్లింగ యాత్ర ఉజ్జయిని (మహాకాళేశ్వర్ -ఓంకారేశ్వర్) త్రయంబకేశ్వర్ భీమశంకర్ ఘృష్ణేశ్వర్. ఈ యాత్రలో మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్, త్రయంబకేశ్వర్, భీంశంకర్, ఘృష్ణేశ్వర్, ఎల్లోరా, మోవ్, నాగ్పూర్ ప్రాంతాలు సందర్శించవచ్చు. తీర్థ యాత్రలకు వెళ్లే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం వచ్చే నెల నుంచి 14 నుంచి 22 వరకు, జూలై 5 - 13వ వరకు రెండు ప్యాకేజీలుగా రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను సికింద్రాబాద్/హైదరాబాద్ నుంచి నడపనుంది. ఈ యాత్ర జూలై 5న ప్రారంభమై 13వ తేదీ వరకు ఉంటుంది. ఒక్కరికి సాధారణ టికెట్ రూ.14,700, 3 ఏసీ రూ.22,900, 2 ఏసీ రూ.29,900 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ కామారెడ్డి నిజామాబాద్ ధర్మాబాద్ నాందేడ్, పూర్ణ మీదుగా సాగుతుందికల్పించే సౌకర్యాలు..రైలు, బస్సు, హోటల్, భోజనాలు (ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం), వాటర్ బాటిల్, టూర్ ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు, (అదనపు ఖర్చు లేదు), ప్రయాణ బీమా, ఇన్సూరెన్స్??, రైల్వే స్టేషన్ నుంచి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగ ఉచితం. ప్రతి రైలులో 718 మంది ప్రయాణికులు ఉంటారు. ప్రతి 70 మందికి ఇద్దరు కో -ఆర్డినేటర్లు అందుబాటులో ఉండి సౌకర్యాలు సమకురుస్తారు.కోచ్‌కి ఒక సెక్యూరిటీ గార్డ్?, సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుంది.. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701, 9281030712, 9281495845, 9281030749, 9281030750 లకు సంప్రదించవచ్చు. మరిన్ని వివరాలకు వెబ్‌సైట్‌ను సందర్శించ వచ్చు. తీర్థ యాత్రలను సద్వినియోగం చేసుకోవాలి : డీఎస్జీపీ కిషోర్, ఐఆర్‌సీటీసీ టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్, సికిం దాబాద్.ఐఆర్‌సీటీసీ టూరిజం ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక ప్యాకేజీల కింద రైలులో తీర్థ యాత్రలు చేసేందుకు వీలు కల్పించి ంది. మొదటి ప్యాకేజీ గంగా రామాయణ పుణ్య క్షేత్ర యాత్ర తీర్థ యాత్ర వచ్చే నెల 14న సికింద్రాబాద్ నుంచి ప్రారంభం. రెండో ప్యాకేజీ తీర్థయాత్ర ఐదు జ్యోతిర్లింగ యాత్ర జూలై 5న ప్రారంభం కానుంది. అన్ని సౌకర్యాలతో తీర్థయాత్రలను సురక్షితంగా చేయవచ్చు. రైలు ద్వారా తీర్థయాత్రలు చేసేందుకు రైల్వే శాఖ అందుబాటులోకి తీసుకవచ్చిన రెండు ప్రత్యేక ప్యాకేజీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

మెదక్ టుడే
MEDAK TODAY
బుధవారం, మే 28 2025

# ఐదో జనరేషన్ యుద్ధ విమానం

## అమ్కా తయారీకి రక్షణశాఖ ఆమోదం




**హైదరాబాద్** రక్షణ రంగంలో స్వదేశీ తయారీని ప్రోత్సహించే దిశగా రక్షణ శాఖ కీలక ప్రకటన చేసింది. అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ల తయారీకి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆమోదం తెలిపారు. ఇతర సంస్థల భాగస్వామ్యంతో బెంగళూరులోని డీఆర్‌డీవో -ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ దీనిని అమలు చేయనుంది. అమ్కా ను రూపొందించడంలో ఈ ప్రక్రియ కీలక మైలురాయిగా నిలువనుంది. భారత్ స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఐదో తరం యుద్ధ విమానం అడ్వాన్స్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ నమూనాను తొలిసారి 'ఏరో ఇండియా-2025'లో ప్రపంచానికి చూపించారు. కృత్రిమ మేధ ఆధారిత ఎలక్ట్రానిక్ పైలట్, నెట్ ఆధారిత ఆయుధ వ్యవస్థల లాంటి ప్రత్యేకతలు ఈ విమానం సొంతం. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ ఇది సమర్థంగా సత్తా చాటుతుంది. 25 టన్నుల బరువుండే ఈ లోహ విహంగాన్ని మానవ సహితంగా, మానవ రహితంగా పనిచేసేలా రూపొందించనున్నారు. ఏడీఏ ఈ యుద్ధ విమానం డిజైన్‌ను రూపొందించింది. హైదరాబాద్ కు చెందిన వేమ్ టెక్నాలజీస్ లిమిటెడ్ సంస్థ ఫ్యాబ్రికేషన్ పనులు చేసింది.

# అహంకారం ప్రదర్శిస్తే మేలు జరగదు..

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై నిరంజన్ రెడ్డి ఫైర్

**హైదరాబాద్ :** మనం తీసుకున్న చర్యలు భవిష్యత్ తరాలు ప్రశంసించాలి.. మేము అధికారంలో ఉన్నాం కాబట్టి నీకు సంబంధం లేదు.. మా ఇష్టం అన్న విధంగా వ్యవహరించి అహంకారం ప్రదర్శిస్తే సమాజానికి మేలు జరగదు అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ నాయకత్వంలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క ఎన్‌కౌంటర్ ఎందుకు జరగలేదు..? ఎందుకు నక్సలిజం విస్తరించలేదు..? రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశంగా భావించి ప్రజల అవసరాలను తీర్చడం ద్వారా పరిష్కారం చూయించాం.. ఇది దేశవ్యాపితంగా ఇది అమలు కావాలని కోరుకుంటున్నాం. ప్రపంచవ్యాపితంగా ప్రజాస్వామ్యం ఉన్న దేశాలలో పోటీ పడి ఆర్థిక సంపదను పెంచుకుని, ప్రజల పాత్రను, ప్రజల ఆస్తులను పెంచిన దేశాలు ఆర్థికమాంద్యాలను తట్టుకుని నిలబడుతున్నాయి.. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలి అని నిరంజన్ రెడ్డి సూచించారు. కేసీఆర్ ఆర్టీసీ ప్రైవేటీకరణకు, సింగరేణి ప్రైవేటీకరణకు ఒప్పుకోలేదు.. భారీ ఎత్తిపోతల పథకాలకు అవసరమైన పంప్‌ల తయారీ అవకాశం ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీహెచ్ఈఎల్ సంస్థకు మాత్రమే అప్పగించారు. మనం తీసుకున్న చర్యలు భవిష్యత్ తరాలు ప్రశంసించాలి. మేము అధికారంలో ఉన్నాం కాబట్టి నీకు సంబంధం లేదు.. మా ఇష్టం అన్న విధంగా వ్యవహరించి అహంకారం ప్రదర్శిస్తే సమాజానికి మేలు జరగదు. రాష్ట్రంలోని కోటీ 50 లక్షల ఎకరాల భూమిలో 92.5 శాతం ఐదెకరాల లోపు రైతుల చేతుల్లోనే ఉన్నాయి. ప్రతి చేతికి పని వచ్చింది కాబట్టే .. తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం రూ.90 వేల నుండి రూ.3.12 లక్షలకు చేరింది. దేశంలోని ప్రజల యొక్క మౌళిక సమస్యల పరిష్కారంలో కేంద్రంలోని కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు విఫలమయ్యాయి%ొ% దానినే మావోయిస్టులు ప్రశ్నిస్తున్నారు అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు దేశంలో మావోయిస్టులు ప్రభావం చూయిస్తున్నది ఆరు రాష్ట్రాలు మాత్రమేనని కేంద్రం చెబుతున్నది.. మరి దేశంలోని మిగతా రాష్ట్రాలు ఎందుకు అభివృద్ధి చెందడం లేదు..? మోడీ ప్రధాని అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత ఇచ్చిన ప్రకటనలలో గుజరాత్




మోడల్ అంటూ విద్యుచ్ఛక్తి అంశాన్ని ప్రధానంగా పేర్కొన్నారు.. 2014 నాటికి గుజరాత్‌ను సంపూర్ణ విద్యుద్దీకరణ చేశాం అని గొప్ప విజయంగా ప్రకటించారు. 2014 కు పూర్వం మూడున్నర దశాబ్దాల క్రితమే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యుద్దీకరణ పూర్తయింది. మోడీ ఇచ్చిన హామీలు నల్లధనం, ప్రతి ఒక్కరి ఖాతాకు రూ.15 లక్షలు అన్న వాటిని ప్రతి ఒక్కరూ ప్రశ్నిస్తారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఎదుటి వ్యక్తులను బాధ్యులుగా చేసి ముందుకుపోతాం అని చెప్పడం విచారకరం అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి చేయడానికి సాకులు వెతకకుండా వ్యవస్థలను భ్రష్టుపట్టిస్తాం అంటే అంతిమంగా అరాచకానికి దారి తీస్తుంది.. వ్యవస్థ మీద ప్రజలు విశ్వాసం కోల్పోతారు. ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని ఒకప్పుడు వచ్చిన తీర్పును దేశం మొత్తం కీర్తించింది.. ప్రధాని విద్యార్హతలను ప్రశ్నించిన యువకుడి మీద కేసు పెట్టి జైలుకు పంపారు. ఆధునిక యుగంలో ఎంతో పరిపక్వత ఉన్న ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వాల నియంత పోకడలు చెల్లవు. తెలంగాణ రైతాంగ పోరాటంలో రైతులను, యువతను పొట్టన పెట్టుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీది, నెహ్రూ ప్రభుత్వానిది. చట్టబద్ద పాలన ముసుగులో ప్రజలను వంచించడం పాలకులకు చెల్లదు అని నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. 1969లో తెలంగాణ ఉద్యమంలో 369 మందిని ఇందిరాగాంధీ ప్రభుత్వం పొట్టన పెట్టుకుంది.. ఎమర్జెన్సీలో అనేక మంది విద్యార్థి నేతలను చంపింది. ఈ దేశంలో ఎన్‌కౌంటర్లను సృష్టించింది కాంగ్రెస్ పార్టీ.. క్రూరంగా హింసించి అణచివేసింది. ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఇందిరాగాంధీని టెర్రరిస్టులతో చేతులు కలిపిన వారు చంపేశారు.. కానీ కాంగ్రెస్ పార్టీ దానిని సిక్కు సమాజానికి ఆపాదించి 4 వేల మంది సిక్కులను ఊచకోత కోసింది. 1991లో ఎల్టీటీఈ తీవ్రవాదులు ఆత్మాహుతి దళంగా ఏర్పడి రాజీవ్ గాంధీని పొట్టన పెట్టుకున్నారు.. కానీ కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్‌లో ఎన్టీ రామారావు ఆస్తులను, సినిమా టాకీసులను తగులబెట్టింది. ఎల్‌టీటీఈ చేసిన దానికి ఎన్టీఆర్ ఆస్తులకు ఏం సంబంధం.. తమకు నచ్చని వారి మీద దాడులు చేసే సంస్కృతికి తెరలేపింది కాంగ్రెస్ పార్టీనే అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. సిరిసిల్లలో కేటీఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రేవంత్ రెడ్డి పోటో పెట్టాలని కాంగ్రెస్ దాడికి దిగడం దేనికి సంకేతం. గత ప్రభుత్వంలో సీఎస్ఆర్ నిధులు, స్వంత డబ్బులతో కేటీఆర్ పుట్టినరోజు సంధర్భంగా గిఫ్ట్ ఎ స్మైల్ కింద ఏడు అంబులెన్సులను సమకూర్చాం.. దానికి ప్రభుత్వం ఒక్క రూపాయి ఇవ్వలేదు.. కానీ ప్రభుత్వం మారగానే వాటి మీద రేవంత్ రెడ్డి ఫోటోలు పెట్టారు. ప్రభుత్వాల తప్పిదాలను సమాజం హర్షించదు.. చరిత్ర క్షమించదు అని నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. నల్లచట్టాలకు వ్యతిరేకంగా 16 నెలల పాటు ఢిల్లీ చుట్టూ రైతులు చేపట్టిన నిరసన కార్యక్రమం చారిత్రాత్మకమైనది.. ఇందులో 700 మంది చనిపోవడం బాధాకరం. వారితో చర్చలు జరపకుండా ఆ ఉద్యమాన్ని కూడా కించపరిచారు.. అది దేశవ్యాప్తం అవుతుంది అన్న విషయం తెలుసుకుని ప్రధానమంత్రి దేశానికి క్షమాపణలు చెప్పారు. ఆపరేషన్ కగార్ విషయంలో కూడా అలాంటి తప్పిదానికి కేంద్రం పాల్పడకుండా మావోయిస్టులతో చర్చలు జరపాలి. ప్రపంప వ్యాప్తంగా ఎక్కడా సాయుధ పోరాటాలు విజయవంతమైన చరిత్ర లేదు.. మావోయిస్టులు కూడా ఈ విషయంలో ఆలోచించి ముందుకు రావాలి. ఈ దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని దేశంలోని వనరులను సద్వినియోగం చేసుకుని ప్రపంచంలోనే భారతదేశం అగ్రదేశంగా ఎదిగేలా చూడాలని కోరుకుంటున్నాం అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.

# బకాయిలు చెల్లించాలని అడిగితే..

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్




**హుస్నాబాద్ టౌన్, మే 27:** గ్రామ పంచాయతీలో చేసిన పనులకు సంబంధించిన బకాయిలను తక్షణమే చెల్లించాలని కోరుతూ మాజీ సర్పంచులు చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని హుస్నాబాద్ పోలీసులు పలువురు మాజీ సర్పంచులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఇవాళ ఉదయం నుంచి గ్రామాలకు వెళ్లిన పోలీసులు మాజీ సర్పంచులను హైదరాబాద్ వెళ్లకుండా అడ్డుకొని హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గ్రామ అభివృద్ధి కోసం చేపట్టిన పనులకు సంబంధించిన బకాయిలను చెల్లించాలని న్యాయంగా అడిగితే పోలీసులు వెళ్లకుండా అడ్డుకోవడమేమిటని మాజీ సర్పంచులు ప్రశ్నించారు. వారంతా ప్రభుత్వ తీరును నిరసించారు. తమ బకాయిలను చెల్లించి ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వంగ వెంకటరామిరెడ్డి, బత్తుల శ్రీనివాస్, బత్తిని సాయిలు తోపాటు పలువురు ఉన్నారు.

# హైదరాబాద్‌కు నేడు నైరుతి.. ఎప్పుడైనా

## భారీ వర్షం కురిసే అవకాశం..!



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించిన సంగతి తెలిసిందే. అంచనా వేసిన సమయం కంటే ముందుగానే రాష్ట్రంలోకి రుతుపవనాలు ప్రవేశించడంతో తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇక ఇవాళ హైదరాబాద్ నగరాన్ని రుతు పవనాలు తాకనున్నాయి. దీంతో నగరంలో ఎప్పుడైనా భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలంగాణ వెదర్ మ్యాన్ హెచ్చరించారు. సిటీలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పలు ప్రాంతాల్లో 40 నుంచి 60 మి.మీ. వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణ, దక్షిణ ఛత్తీస్‌గఢ్, దక్షిణ ఒడిశా మీదుగా ఉత్తరాంధ్ర తీరం వరకు సగటు సముద్రమట్టం నుంచి 3.1 నుంచి 5.8 కి.మీ మధ్యలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని తెలిపింది. దీని ప్రభావంతో మంగళవారం (ఈనెల 27న) ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నదని, 29లోగా బలపడే సూచనలు ఉన్నాయని పేర్కొన్నది. దీంతో 27,28, 29 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

# క్లాస్‌లు ఎగ్గొట్టినా వీసాలు రద్దు విదేశీ

## విద్యార్థులకు ట్రంప్ సర్కార్ కీలక హెచ్చరికలు

**అమెరికా :** అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా అమెరికాలో ఉంటున్న విదేశీ విద్యార్థులు, అక్రమ వలసదారుల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే పలు కారణాలతో విదేశీ విద్యార్థుల వీసాలను రద్దు చేస్తూ.. వారిని దేశం నుంచి బహిష్కరిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా భారత్ సహా యూఎస్‌లో ఉంటున్న విదేశీ విద్యార్థులకు ట్రంప్ సర్కార్ కీలక హెచ్చరికలు జారీ చేసింది. చదువుకోవడానికి అని అమెరికాకు వెళ్లి విద్యా సంస్థల అనుమతి లేకుండా క్లాసులు ఎగ్గొట్టినా వీసాలు రద్దు చేస్తామని హెచ్చరించింది. ఈ మేరకు ఇండియాలోని అమెరికా రాయబార కార్యాలయం మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. 'డ్రాపౌట్ అయినా, క్లాస్‌లకు గైర్హాజరైనా, విద్యాసంస్థకు చెప్పకుండా స్టడీ ప్రోగ్రామ్ నుంచి వెళ్లిపోయినా.. మీ విద్యార్థి వీసా రద్దవుతుంది. భవిష్యత్తులో ఎలాంటి అమెరికా వీసాలకైనా మీరు అర్హతను కోల్పోతారు. సమస్యల బారిన పడకుండా ఉండేందుకు ఈ నిబంధనలను



కచ్చితంగా పాటించండి. మీ విద్యార్థి వీసాను కొనసాగించుకోండి' అని యూఎస్ ఎంబసీ ఆ ప్రకటనలో వెల్లడించింది .ట్రంప్ అధికార పగ్గాలు చేపట్టిన తరువాత ఏదో ఒక వంకతో విదేశీయులను వెనక్కి తిప్పి పంపుతున్నారు అమెరికా అధికారులు. ముందస్తు నోటీసు లేకుండా వీసాలను రద్దు చేస్తూ అంతర్జాతీయ విద్యార్థులపై అమెరికా ప్రభుత్వం తన అణచివేతను తీవ్రతరం చేసింది. పాలస్తీనా అనుకూల నిరసనల నుంచి ట్రాఫిక్ ఉల్లంఘనల వరకూ.. ఇలా ఏదో ఒక కారణంతో విదేశీ విద్యార్థుల వీసాలను రద్దు చేస్తూ వారిని దేశం నుంచి బహిష్కరిస్తోంది. అమెరికాలో విద్యనభ్యసిస్తున్న 1,000 మందికిపైగా అంతర్జాతీయ విద్యార్థుల వీసాలను ప్రభుత్వం ఇప్పటికే రద్దు చేసింది. సోసియేటెడ్ ప్రెస్ కథనం ప్రకారం మార్చి నుంచి హార్వర్డ్, స్టాన్‌ఫర్డ్, యూనివర్సిటీ ఆఫ్ మిషిగన్ వంటి ప్రముఖ విద్యాసంస్థలతోపాటు దేశంలోని 160 కాలేజీలు, యూనివర్సిటీలకు చెందిన వెయ్యి మందికిపైగా విదేశీ విద్యార్థుల వీసాలను అమెరికా అధికారులు రద్దు చేశారు. ఇలా వీసా రద్దైన వారిలో చాలామంది భారతీయులు ఉన్నారు. వీసాల రద్దు లేదా స్టూడెంట్ అండ్ ఎక్స్‌చేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (సెవీస్) రికార్డుల నుంచి తొలగింపునకు గురైన అంతర్జాతీయ విద్యార్థులలో దాదాపు 50 శాతం మంది భారతీయులేనని అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్(ఏఐఎల్ఏ) వెల్లడించింది.

# కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు కాంగ్రెస్

## దిగజారుడుతనానికి నిదర్శనం : మెతుకు ఆనంద్



**వికారాబాద్, మే 27 :** ఫార్ములా-ఈ కారు రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఈ నెల 28న విచారణకు రావాలని ఏసీబీ మరోసారి నోటీసులు జారీ చేయడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మెతుకు ఆనంద్ మంగళవారం ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికాలోని డాలస్‌లో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల్లో కేటీఆర్ పాల్గొంటారన్నారు. అలాగే లండన్‌లో జరిగే పలు కీలక కార్యక్రమాల్లో కూడా ఆయన పాల్గొననున్నారని తెలిపారు. ఈ నెల 30న లండన్‌లో జరిగే ఇండియా వీక్ 2025లో కేటీఆర్ ప్రధాన ఉపన్యాసం చేయనున్నార న్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో లేనప్పటికీ కేటీఆర్ పర్యటన ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నదని ఇది చూసి ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా సరే అక్కడ జరిగే పార్టీ కార్యక్రమాలను ఆపడానికి కేటీఆర్ పర్యటనను రద్దు చేయాలని కుట్రపూరితంగా ఏసీబీ నోటీసులు జారీ చేసిందని మండి పడ్డారు. ఇప్పటికే ఒకసారి కేటీఆర్‌ను ఏసీబీ ప్రత్యేక బృందం సుదీర్ఘంగా విచారించిందని ఇది పూర్తిగా డమ్మీ కేసు అని తేలిపోయిందన్నారు. అయినప్పటికీ ఇలాంటి సమయంలో నోటీసులు జారీ చేయడం ద్వారా కేసు పూర్తిగా రాజకీయ వేధింపుల కోసమే పెట్టినట్టుగా మరోసారి స్పష్టమవుతుందని అన్నారు. ప్రజాసమస్యలపై పోరాటం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి, ప్రజలకు సమాధానం చెప్పలేక, పార్టీని రాజకీయంగా ఎదుర్కోలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. అక్రమంగా కేసులను నమోదు చేస్తూ పార్టీ నాయకులను భయపెట్టలేరని గుర్తుపెట్టుకోవాలని తెలియజే శారు. మరోసారి నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

# చరిత్ర సృష్టించిన నేపాలీ షెర్పా.. ఎవరెస్టు

## శిఖరాన్ని 31వ సారి ఎక్కిన కామి రిటా

**కాఠ్మాండు: నేపాలీ** షెర్పా, ప్రఖ్యాత పర్వతారోహకుడు కామి రిటా చరిత్ర సృష్టించాడు. ఎవరెస్టు శిఖరాన్ని అతను 31వ సారి ఎక్కాడు. అత్యధిక సార్లు ఎవరెస్టును అధిరోహించిన రికార్డును నెలకొల్పాడు. గతంలో తన పేరిట ఉన్న రికార్డును తానే బద్దలు కొట్టాడు. ఇవాళ ఉదయం 4 గంటల సమయంలో కామిరిటా.. ప్రపంచంలోని అత్యంత ఎత్తైన మౌంట్ ఎవరెస్టును ఎక్కాడు. గత రెండేళ్ల నుంచి ట్రెక్కర్ కామి రిటా ప్రతి సీజన్‌లో రెండు సార్లు మౌంట్ ఎవరెస్టును అధిరోహించాడు. ఈసారి భారతీయ సైన్యానికి చెందిన దళాన్ని కామి రిటా తీసుకెళ్లాడు. సెవన్ సమ్మిట్ ట్రెక్స్, 14 పీక్స్ ఎక్స్‌పెడిషన్‌లో సీనియర్ గైడ్‌గా కామి రిటా చేస్తున్నాడు. నేపాల్‌లోని సోలుకుంబ్ సమీపంలోని థామే



గ్రామంలో జన్మించాడు. పర్వతారోహణకు అతను జీవితాన్ని అంకితం చేశాడు. 1970, జనవరి 2వ తేదీన అతను పుట్టాడు. చిన్నతనం నుంచి పర్వతాలు ఎక్కాలన్న తపనతో పెరిగాడు. గత రెండు దశాబ్దాల నుంచి కామి రిటా పర్వతాలను అధిరోహిస్తున్నాడు. తొలిసారి 1992లో కామి రిటా మౌంట్ ఎవరెస్ట్ ఎక్కాడు. ఓ బృందానికి అతను సపోర్ట్ సభ్యుడిగా వెళ్లాడు. అప్పటి నుంచి ధైర్యంగా ఎవరెస్టును ఎక్కే ప్రయత్నం చేశాడు. 1994 నుంచి 2025 వరకు కామి రిటా మౌంట్ ఎవరెస్టును 31 సార్లు ఎక్కినట్లు చాంగ్ దావా తెలిపారు. కే2తో పాటు లోసే పర్వతాలను ఒక్కసారి ఎక్కాడు. మనస్లు మూడు సార్లు, చో యూ 8 సార్లు అధిరోహించినట్లు తెలుస్తోంది.

# సరిహద్దుల్లో ఓ పోస్టుకు 'సింధూర్' పేరు.. బీఎస్ఎఫ్ ప్రతిపాదన

**పహల్గాం** ఉగ్రదాడి కి ప్రతీకారంగా ఈ నెల రెండో వారంలో పాకిస్థాన్ లోని, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీం లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం 'ఆపరేషన్ సింధూర్ ' పేరుతో మెరుపుదాడులు చేసింది. ఏకంగా 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసి, 100 మందికిపైగా ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఈ నేపథ్యంలో భారత సైన్యం తెగువకు గుర్తుగా సాంబా సెక్టార్‌లోని ఓ పోస్టుకు 'సింధూర్' పేరు పెట్టాలని భారత సరిహద్దు భద్రతా దళం ప్రతిపాదించింది. మే 10న సరిహద్దు ప్రాంతాల్లో పాకిస్థాన్ జరిపిన కాల్పుల్లో అమరులైన మరో ఇద్దరి పేర్లను కూడా పరిశీలించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. మే 10న పాక్ జరిపిన కాల్పుల్లో ఇద్దరు బీఎస్ఎఫ్ జవాన్లు, మరో



భారత సైనికుడు మరణించారని బీఎస్ఎఫ్ ఐజీ శశాంక్ ఆనంద్ తెలిపారు. 'మే 10న మా పోస్టులను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ డ్రోన్ దాడులకు పాల్పడింది. బీఎస్ఎఫ్ దళాలు వాటిని సమర్థంగా ఎదుర్కొంటున్న క్రమంలో బృందంలోని బీఎస్ఎఫ్ సబ్-ఇన్‌స్పెక్టర్ మహ్మద్ ఇంతియాజ్, కానిస్టేబుల్ దీపక్ కోరాం' అని శశాంక్ చెప్పారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో పాక్‌తో పోరాడారని శశాంక్ ప్రశంసించారు. అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి నేతృత్వంలో మహిళా బీఎస్ఎఫ్ కానిస్టేబుళ్లు పాక్ డ్రోన్‌లను సమర్థవంతంగా తిప్పి కొట్టారని తెలిపారు. మరోవైపు భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు చల్లారడంతో ఉగ్రవాదులు భారత్‌లో చొరబాటుకు ప్రయత్నిస్తున్నారని.. పాక్ ఆక్రమిత కశ్మీర్ వెంబడి వారు చొరబడే అవకాశం ఉందని నిఘా వర్గాలు పేర్కొన్నట్లు చెప్పారు. కాబట్టి భద్రతా దళాలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..